A1TV NEWS

ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 68 శుక్రవారం - సెప్టెంబర్ 08 2023 పేజీలు 4. వేల :4 /

# నేను టీనేజి కుర్రాడిలా ఆలోచిస్తున్నా: చంద్రబాబు

**- అనంతపురం జిల్లాలో చంద్రబాబు పర్యటన - గుత్తిలో బహిరంగ సభ - భారీగా తరలివచ్చిన జనాలు**

**- ఉత్సాహంగా ప్రసంగించిన టీడీపీ అధినేత**



టీడీపీ అధినేత చంద్రబాబు అనంతపురం జిల్లా గుత్తిలో బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంపద సృష్టించడం తెలిసిన పార్టీ టీడీపీ అని స్పష్టం చేశారు. రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చానని, 6 లక్షల ఉద్యోగాలు కల్పించామని వెల్లడించారు. డీఎస్సీ ద్వారా 17 వేల ఉద్యోగాలు ఇచ్చిన పార్టీ టీడీపీ అని పేర్కొన్నారు. నేను ఐటీ ఉద్యోగాలు ఇస్తే, సైకో వచ్చి వాలంటీరు ఉద్యోగాలు ఇచ్చాడు అంటూ ఎద్దేవా చేశారు. ఫిష్ మార్టుల్లో ఉద్యోగాలు అన్నాడు... అవి కూడా మూతపడ్డాయి అని వెల్లడించారు. “ఇవాళ నేను వస్తుంటే కుర్రాళ్ల కేరింతలను చూశాను. వాళ్లు ఆనందంతో ఆకాశానికి ఎగురుతున్నారు. నేను ఇవాళ టీనేజి పిల్లాడిలా, 13 ఏళ్ల కుర్రాడిలా ఆలోచిస్తున్నాను. 20 ఏళ్ల తర్వాత ఎలా ఉంటుందో ఆలోచించి, దాన్ని మీకు అందించే బాధ్యత నాది. ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకువస్తా. వ్యవసాయాన్ని కూడా ఆధునికీకరించుకుందాం. దాంతోపాటే ఐటీ ఆయుధం కంప్యూటర్ మౌస్ కూడా ఇస్తాను, ప్రపంచ స్థాయి కంపెనీను మీ ఇళ్ల వద్దకే తీసుకువస్తాను. అదే... వర్క్ ఫ్రం హోమ్! అమెరికాలో ఉండే కంపెనీకి మీరు ఇంటి వద్ద నుంచే పనిచేయండి. యువతకు ఆకాశమే హద్దుగా పనిచేసే అవకాశాన్ని కల్పిస్తా. ఇదే నా ష్యూరిటీ. ఈ మాట ఇంటింటికీ చెప్పాలి. మీ భవిష్యత్తుకు నాదీ గ్యారెంటీ. అన్నదాతలకు కూడా మాటిస్తున్నా. అనంతపురం జిల్లాను హార్టీకల్చర్ హబ్ గా మార్చుతా. పండ్ల తోటలకు డ్రిప్ ఇరిగేషన్ ఇస్తాను. రైతుకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తాను. రాష్ట్రంలో రైతే రాజుగా చేసే బాధ్యతను నేను తీసుకుంటా. ఆటో డ్రైవర్లకు రూ.10 ఇచ్చి రూ.100 దోచుకుంటున్నారు. కర్ణాటకలో లీటర్ డీజిల్ రూ.87 అయితే, ఏపీలో రూ.98... అంటే, మన రాష్ట్రంలో ఒక లీటర్ డీజిల్ కు రూ.11 ఎక్కువ వసూలు చేస్తున్నారు. ఈ విధంగా ఆటో డ్రైవర్లపై అధికభారం పడుతోంది. రోడ్లు మరీ దారుణంగా ఉండడంతో ఆటోలు గుల్లయిపోతున్నాయి. ఎవరైనా ప్రసవానికి వెళుతుంటే ఆ గతుకుల రోడ్లపై మార్గమధ్యంలోనే డెలివరీ అయిపోతుంది. దానికితోడు ఆటో డ్రైవర్లకు అనేక విధానాలుగా జరిమానాలు విధిస్తుంటారు. దోచుకోవడం దాచుకోవడమే జగన్ పని. ఎంతసేపటికీ నేనే పోరాడాలా... దోపిడీపై ప్రజలు కూడా పోరాడాలి” అంటూ చంద్రబాబు పిలుపునిచ్చారు.



## భారత్–ఆసియాన్ సహకారానికి 12 అంశాలు ప్రతిపాదించిన ప్రధాని మోదీ

ద

ఆసియాన్–భారత్ సదస్సు ఇండోనేషియా రాజధాని జకార్తాలో నిర్వహించగా, ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సదస్సు కోసం జకార్తాలో అడుగుపెట్టిన ప్రధాని మోదీకి ఇండోనేషియా సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం ఘనస్వాగతం లభించింది. ఈ సదస్సులో ప్రధాని మోదీ మాట్లాడుతూ, ఆసియాన్ కూటమి అభివృద్ధికి కేంద్ర స్థానమని తెలిపారు. ఈ సందర్భంగా భారత్–ఆసియాన్ సహకారానికి మోదీ 12 అంశాలు ప్రతిపాదించారు. ఆసియాన్ కూటమితో భారత్ ను అనుసంధించాలని సూచించారు. మల్టీ మోడల్ కనెక్టివిటీ, ఆర్థిక కారిడార్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు, తీవ్రవాదులకు ఆర్థికసాయం నిలిపివేతపై ప్రతిపాదించారు. స్వేచ్ఛాయుత ఇండో–పసిఫిక్ ప్రాధాన్యతను గట్టిగా ప్రస్తావించారు. కాగా, మ్యారిటైమ్ కోఆపరేషన్, ఆహార భద్రత తీర్మానాలకు సదస్సులో ఆమోదం లభించింది




## ఆధార్ కార్డు ఉచిత అప్‌డేట్ గడువు పొడిగింపు

- సెప్టెంబర్ 14తో ముగియనున్న ఉచిత అప్ డేట్ గడువు
- గడువును మరో మూడు నెలలు పొడిగించిన యూఐడీఏఐ
- డిసెంబర్ 14 వరకు ఉచితంగా అప్ డేట్ చేసుకునే వెసులుబాటు




ఆధార్ కార్డులో తప్పులు ఉంటే ఉచితంగా అప్ డేట్ చేసుకోవడానికి యూఐడీఏఐ(%ఖ×ణూ×%) గడువును పొడిగించింది. ఇందుకు సంబంధించి డాక్యుమెంట్లను ఉచితంగా అప్‌డేట్ చేసుకోవడానికి సెప్టెంబర్ 14వ తేదీతో గడువు ముగియనుంది. అయితే దీనిని మరో మూడు నెలలు పొడిగించింది. అంటే డిసెంబర్ 14వ తేదీ వరకు గడువు ఉంటుంది.సాధ్యమైనంత ఎక్కువమంది ఆధార్ కార్డులో తమ డాక్యుమెంట్స్ అప్ డేట్ చేసుకునేలా ప్రోత్సహించేందుకు సెప్టెంబర్ 14 వరకు ఉన్న గడువును పొడిగించామని యూఐడీఏఐ ఓ ప్రకటన విడుదల చేసింది. మై ఆధార్ పోర్టల్ ద్వారా ఉచితంగా ఆధార్ డాక్యుమెంట్లు అప్ లోడ్ చేసుకోవచ్చు.

# రైతు భరోసా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ సెప్టెంబర్ 7: నంద్యాల మండలములోని చాపిరేవుల మరియు పాండురంగాపురము గ్రామాల నందు మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు స్థానిక రైతు భరోసా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి రైతు భరోసా కేంద్రము లో రికార్డులు పరిశీలించడం జరిగినది. పాండురంగాపురము మరియు చాపిరేవుల లో రైతులతో మాట్లాడుతూ ఈ పంట లో ప్రతి రైతు తమ పంటలను నమోదు చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ పంటలో నమోదు చేసుకున్న కౌలు రైతులకు మాత్రమే ప్రభుత్వము ద్వారా వచ్చే పథకాలు అందుతాయని తెలియజేశారు. అలాగే వాస్తవ కౌలు దారుల పేరు మీద మరియు వాస్తవ నీటి వనరులు ఆధారము పై మాత్రమే పంట నమోదు చేయాలని వి ఏ ఏలను ఆదేశించారు. అలాగే ఈ పంట నమోదు కార్యక్రమములో ఏదైనా సమస్య వస్తే వెంటనే మండల కార్యాలయానికి సమాచారము అందించి సమస్యలను నివృత్తి చేసుకోవాలని తెలియజేయడం జరిగినది. నంద్యాల మండలములో ఖరీఫ్ సీజన్ కి 7665 హెక్టార్ లు సాధారణ విస్తీర్ణము కాగా ఇప్పటి వరకు 4057 హెక్టార్ లలో వరి, మొక్కజొన్న, మినుము, మిరప, ప్రత్తి మరియు ఇతర పంటలు సాగు చేయడము జరిగినది. ఇందులో 2118.85 హెక్టార్ లు ఈ పంటలో నమోదు చేయడము జరిగినది. అలాగే చాపిరేవుల మరియు పాండురంగాపురము గ్రామాలలో 346 హెక్టార్ లలో పంటలు వేయగా 196.49 హెక్టార్ లలో ఈ పంట నమోదు చేశారు. మిగిలిన రైతుల వివరాలను సెప్టెంబర్ 15 కల్లా ఈ పంట లో నమోదు చేయాలని వ్యవసాయ సహాయకులును ఆదేశించడం జరిగినది. అదేవిధముగా రైతు భరోసా కేంద్రాల్లోని ఎరువుల స్టాక్ ను పరిశీలించడం జరిగినది. రైతులకు రైతు భరోసా కేంద్రములో నాణ్యమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయి కావలసిన రైతులు రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి ఎరువులు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమములో వ్యవసాయ విస్తరణ అధికారి మణి మోహన రెడ్డి, వి ఏ ఏ లు శ్రీనివాస్, మమత మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు

# మండల స్థాయిలో "జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం.

**-ఈనెల 8న గోస్పాడు నుండి ప్రారంభం**

**-జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 7: ప్రజా ఫిర్యాదుల మెరుగైన పరిష్కారం కోసం మండల స్థాయిలో ఈనెల 8న గోస్పాడులో జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు అన్ని మండల కేంద్రాలలో నిర్వహించాలని ప్రభుత్వం జి.ఓ నెం.1775 జారీ చేస్తూ ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజల సమస్యలకు మెరుగైన, వేగవంతమైన పరిష్కారం కోసం మండల కేంద్రంలో నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందన్నారు. ఇకపై మండలాలలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రతి బుధవారం, శుక్రవారం దినాలలో నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ క్రమంలో భాగంగా సెప్టెంబర్ 8వ తేదీ గోస్పాడు మండలం, 13వ తేదీ శిరివెళ్ల, 15వ తేదీ బండి ఆత్మకూరు, 20వ తేదీ నంద్యాల, 22వ తేదీ బేతంచర్ల, 27వ తేదీ బనగానపల్లి, 29వ తేదీ పాణ్యం మండలాల్లో స్పందన కార్యక్రమం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో జగనన్నకు చెబుదాం గ్రీవెన్స్ కార్యక్రమం జరిగే ప్రదేశం, వివరాలు గ్రామ, వార్డు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల ద్వారా ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని... సంబంధిత డివిల్డివోలు సమన్వయం చేసుకోనెలా ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# చంద్రబాబు నంద్యాల పర్యటనను విజయవంతం చేద్దాం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 7: బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ నినాదంతో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నంద్యాల పర్యటనను విజయవంతం చేద్దామని తెలుగుదేశం పార్టీ నంద్యాల మండల ప్రధాన కార్యదర్శి మీనిగ లక్ష్మయ్య పిలుపునిచ్చారు. నంద్యాల పట్టణంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీనిగ లక్ష్మయ్య మాట్లాడుతూ చంద్రబాబు పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డితో చర్చించామని తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. పర్యటనలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు అందరూ పాల్గొని విజయవంతం చేద్దామని కోరారు. చంద్రబాబు తోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తు గ్యారెంటీ అనే నిదానంతో చేపడుతున్న సభకు వేలాదిగా తరలివచ్చి ఆయనకు మద్దతు ఇవ్వాలని సూచించారు. రెండో రోజు నిర్వహించే బీసీలతో వారి సమస్యలపై చర్చించేందుకు నంద్యాల పట్టణంలోని ఆర్కే ఫంక్షన్ హాల్ లో సభను ఏర్పాటు చేశారని అన్నారు. నంద్యాల పట్టణం, మండలంలోని బీసీలు అన్ని వర్గాల ప్రజలు హాజరై తమ అభిప్రాయాలు తెలియజేయాలని కోరారు.



# సభ స్థలిని పరిశీలించిన నాయకులు టిడిపి నాయకులు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 07: "బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గారు నంద్యాలకు విచ్చేస్తున్న నేపథ్యంలో పట్టణంలోని రాజ్ థియేటర్ సర్కిల్ నందు బహిరంగ సభను ఏర్పాటు చేశామని పర్యటన ఇంచార్జ్ ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఎన్.ఎమ్.డి ఫరూక్ మాజీ శాసన సభ సభ్యులు భూమా బ్రహ్మానంద రెడ్డి రాష్ట్ర కార్యదర్శులు వెదుర్ల. రామచంద్రరావు ఏవిఆర్. ప్రసాద్. నంద్యాల నియోజకవర్గం టీడీపీ పరిశీలకులు పోతురాజు రవి కుమార్ నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్. ప్రధాన కార్యదర్శి ఎన్.ఎమ్.డి.ఫిరోజ్ విత్తనాభివృద్ధి శాఖ మాజీ ఛైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి న్యాయవాది తులసి రెడ్డి తో కలిసి బహిరంగ సభ జరిగే స్థలాన్ని పరిశీలించడం జరిగిందని, 8వ తేదీ సాయంత్రం 5.గంటలకు రాజ్ థియేటర్ సర్కిల్ నందు బాబు ష్యూరిటీ భవిష్యత్తు కు గ్యారెంటీ బహిరంగ సభ ఉంటుందని అదేక్రమంలో 9వ తేదీ ఉదయం 11.30 గంటలకు పట్టణంలోని ఆర్. కె ఫంక్షన్ హాల్ నందు ముస్లిం సోదరులతో ఆత్మీయ సమావేశం మరియు కార్యకర్తల సమావేశం తరువాత చంద్రబాబు పర్యటన ముగుస్తుందని తెలిపారు.

## ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా

# "జగనన్న ఆరోగ్య సురక్ష"

**-సెప్టెంబరు 15 నుంచి వాలంటీర్ల ఇంటింటి ప్రచారం, విస్తృత అవగాహన కార్యక్రమం**

**-పౌరుల ఆరోగ్య అవసరాలు గుర్తించేందుకు, పరీక్షలు నిర్వహించేందుకు సెప్టెంబరు 16 నుంచి ఏ.ఎన్.ఎం./సి.హెచ్.ఓ.ల ఇంటింటి సర్వే**

**-సెప్టెంబరు 30 నుంచి మండలాల వారీగా ఆరోగ్య శిభిరాలు : సీఎస్ డా. కె.ఎస్. జవహర్ రెడ్డి**

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 07: ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో వచ్చే నెల 15 నుండి ప్రభుత్వం నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్.జవహర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం వెలగపూడిలోని ఆంధ్రప్రదేశ్ సచివాలయం సి.ఎస్. కాన్సరెన్సు హాల్ లో ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, ఆరోగ్యశ్రీ ట్రస్టు, పాఠశాల విద్య, మహిళా అభివృద్ధి, శిసు సంక్షేమం, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల అధికారులతో ఆయన సమావేశమై ఈ కార్యక్రమ నిర్వహణకు శాఖల వారీగా చేస్తున్న ముందస్తు ఏర్పాట్లను సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమాన్ని లైన్ డిపార్టుమెంట్ల అధికారులు అందరూ సమన్వయంతో వ్యవహరిస్తూ మంచి ఫలితాలను సాదించేలా కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు సెప్టెంబరు 15 నుండి వాలంటీర్ల ఇంటింటి ప్రచారము, 16 నుండి ఏ.ఎన్.ఎం./సి.హెచ్.ఓ.ల ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న నేపథ్యంలో వారికి అవసరమైన శిక్షణనను, ప్రచారం సామాగ్రిని, టెస్టింగ్ కిట్లను, ఔషధాలను, అవసరమైన ఇతర సామాగ్రిని ముందుగానే వారికి అందజేయాలని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ సి.ఎస్. ఎం.టి.కృష్ణబాబకు ఆయన సూచించారు. ఆరోగ్య సింబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించే సమయంలో సాదారణ వ్యాధులతో పాటు దీరకాలిక వ్యాధులు, గర్భిణీలు, బాలింతలు, తగిన బరువు లేని పిల్లలు, క్షయ, కుష్టు, సంక్రమంచని, సంక్రమించే వ్యాధులతో బాదపడేవారిపై ప్రత్యేక దృష్టి సారించేలా చూడాలన్నారు. ప్రత్యేకించి గిరిజన ప్రాంతాల్లో సికిల్ సెల్ అనీమియా, మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పట్టణ ప్రాంతాల్లోని మురికి వాడ ప్రజలకు పూర్తి స్థాయిలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారిలో ఎటు వంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా వెంటనే తగు వైద్యసేవలు అంజేయాలని పురపాల, పట్టణాభివృద్ధి శాఖ కమిషనర్ కోటేశ్వరరావును ఆదేశించారు. ముఖ్యంగా శిశువులు, బాలలు, యుక్త వయస్సుల్లోని బాలికలు, మహిళలు, గర్భిణీలు, బాలింతలు ఎటు వంటి రక్తహీనతకు గురికాకుండా తగు పోషక విలువలతో కూడిని ఆహారాన్ని అందజేయాలని మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిఫల్ సెక్రటరీ జయలక్షికి ఆయన సూచించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఈ వైద్యపరీక్షలు నిర్వహించి వ్యాధులతో బాధపడే విద్యార్థులను గుర్తించి, వారికి కూడా తగు వైద్య సేవలు అందజేసేలా తగు చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యా శాఖ ప్రిన్సిఫల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ కు ఆయన సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా నున్న మహిళా పొదుపు సంఘాల సభ్యులు అందరినీ ఈ కార్యక్రమంలో విస్తృత స్థాయిలో భాగస్వామ్యులను చేసి, ఈ వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకునేలా వారిని మోటివేట్ చేయాలని సెర్పు సి.ఇ.ఓ. ఇంథియాజ్ ను సి.ఎస్.ఆదేశించారు.



సెప్టెంబరు 30 నుండి ప్రతి మండలంలో రోజుకి కనీసం ఒక వైద్య శిభిరం చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా నున్న 685 మండలాల్లో ప్రణాళికా బద్దంగా ఈ శిభిరాలు నిర్వహించేందుకు పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొదించాలని ఆరోగ్య, కుటుంభ సంకేమ శాఖ అధికారులకు ఆయన సూచించారు. ఈ శిభిరాల్లో సాధారణ వైద్యులతో పాటు ఆర్థో, గైనకాలజీ, పీడియాట్రిక్స్ తదితర విబాగాల వైద్య నిపుణులు పాల్గొనేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి మండలంలోనూ నిర్వహించే ఈ వైద్య శిభిరాల్లో సంబందిత మండల ఎం.పి.డి.ఓ., ఎం.ఆర్.ఓ., స్థానిక పి.హెచ్.సి. వైద్యులు తప్పని సరిగా పాల్గొనెలా చూడాలన్నారు. ఈ శిభిరాలకు వచ్చే రోగులకు అవసరమైన ఔషధాలను వెంటనే అందజేయాలని, అందుకు అవసరమైన ఔషదాలు అన్నింటినీ ముందుగానే నిల్వ ఉంచుకోవాలన్నారు. అందుకు తగ్గట్టుగా ముందుగానే తగిన పరిమాణంలో ఔషధాలను కొనుగోలు చేసుకుని సిద్దంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు అవసరమైన అనుమతులు, నిధులను సమకూర్చేందుకు తాను సిద్దంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణలో ఎటు వంటి విమర్శలకు తావు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు.

ఆంధ్రప్రగతి మహనంది సెప్టెంబర్ 07: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి కి గాయాలైన సంఘటన గురువారం చేసుకుంది. మహానంది మండలం గాజులపల్లె గ్రామ సమీపంలోని హెచ్పి పెట్రోల్ బంకు నంద్యాల గిద్దలూరు జాతీయ రహదారి వద్ద ద్విచక్ర వాహనం, క్రాంతి ట్రాన్స్పోర్ట్ లారీ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో గాజులపల్లె గ్రామానికి చెందిన జి. నాగ బ్రహ్మయ్య ఆచారి కి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తి కార్పెంటర్ పని నిమిత్తం గుండంపాడుకి వెళ్లి వస్తుండగా, అదే సమయంలో గిద్దలూరు నుండి నంద్యాల వెళుతున్న క్రాంతి ట్రాన్స్పోర్ట్ లారీ వాహనం ఎదురెదుగా రావడంతో ఈ సంఘటన చోటుచేసుకుందని అక్కడ స్థానికులు తెలిపారు. వెంటనే అక్కడ స్థానికులు 108 వాహనానికి సమాచారం అందించి, గాయాలైన వ్యక్తి ని చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సమాచారం అందుకున్న మహానంది పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.



# దొంగ నోట్లు మార్పిడి కేసులో మోసం చేసిన ముఠాను అరెస్ట్ చేసిన నంద్యాల పోలీసులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 07:
500 రుపాయాల నోట్లకు అధికముగా 15% కమిషన్ కలిపి 2000 రూపాయల నోట్లు ఇస్తాము అని మోసము చేసిన కేసులో ముద్దాయిల అరెస్టు
Cr.No: 156/2023 U/s 420 r/w 34 IPC..
అరెస్టు కాబడిన ముద్దాయిలు :
1. టంకాల శోభన్ బాబు తండ్రి: రామారావు, వయస్సు: 36 సం:, స్వగ్రామము టెలీకి పెంట గ్రామము, సరాబుజ్జిలి మండలము, శ్రీకాకులము జిల్లా. ప్రస్తుత నివాసము కుంచుమాంబ వీధి, విశాఖపట్నం, (ఏ4)
2. కంచరణ చిన్న బాబు తండ్రి: కంచరణ చిన్న నాగన్న, వయస్సు 33 సంవత్సరాలు, ఇంటి నెం: 2-58, బ్రాహ్మణ వీధి, దేవుపురం, నందిగామ మండలము, శ్రీకాకులము జిల్లా (ఏ5) .
నూనెపల్లి కు చెందిన శ్రీనివాస రెడ్డి అను అతను, తనను మరియు తన స్నేహితులను 5 మంది వ్యక్తులు పరిచయం చేసుకొని 2000 రూపాయలు రద్దు అవుతున్నవి, మా దగ్గర చాలా 2000 రూపాయల నోట్లు వున్నాయి. ఎవరైనా మాకు 500 రూపాయల నోట్లు ఇస్తే వారికి



మేము 15% కమిషన్ కలిపి 2000/- రూపాయల నోట్లు ఇస్తామని మాయ మాటలు చెప్పి, రైతునగరం గ్రామము దగ్గరకు 20.07.2023వ తేదీన పిలిపించుకొని తన దగ్గర, అతని స్నేహితుల దగ్గర మొత్తం 2 కోట్ల 20 లక్షల రూపాయాలు తీసుకొని వెళ్ళినారని, ఫిర్యాదు చేయగా, సదరు పిర్యాదిపై 22.07.2023 వ తేదీన నంద్యాల తాలూకా పోలీసు స్టేషన్లో %జతీ.చీశీ: 156/2023 ఖ/o 420 తీ/ష 34 ఖూజ% క్రింద కేసు నమోదు చేయడమైనది.
సదరు కేసుని ఛేదించే క్రమములో నంద్యాల జిల్లా యస్పీ రఘువీరా రెడ్డి గారు, మరియు అదనపు జి. వెంకట రాముడు ఆదేశాలమేరకు నంద్యాల డీస్పీ మహేశ్వరరెడ్డి ఆద్వర్యంలో నంద్యాల రూరల్ సి ఐ ఎం. దస్తగిరి బాబు, నంద్యాల రూరల్ సి ఐ రవీంద్ర , నంద్యాల తాలూకా పోలీసు స్టేషన్ ఏ స్ ఐ రామ మోహన్ రెడ్డి , నంద్యాల మూడవ పట్టణ ఎస్ఐ బాబు, వారి సిబ్బంది చంద్ర శేఖర్ %ఎజ-2641, ఖ%. కోటేశ్వర రావు %ఎజ-2544,ూజం వీ.జ%. మద్దిలేటి, మధుసూదన్ రెడ్డి, కృష్ణమ నాయుడు, అందరూ కలిసి రెండు ప్రత్యేక బృందములుగా ఏర్పడి నిన్నటి దినము అనగా 6-9-2023 వ తేదీన సాయంత్రము 18-00 గంటలకు ఈ కేసులో ముద్దాయిలు అయిన 1. టంకాల శోభన్ బాబు తండ్రి: రామారావు, వయస్సు: 36 సం:, స్వగ్రామము టెలీకి పెంట గ్రామము, సరాబుజ్జిలి మండలము, శ్రీకాకులము జిల్లా. ప్రస్తుత నివాసము కుంచుమాంబ వీధి, విశాఖపట్నం, 2. కంచరణ చిన్న బాబు తండ్రి: కంచరణ చిన్న నాగన్న, వయస్సు 33 సంవత్సరాలు, ఇంటి నెం: 2-58, బ్రాహ్మణ వీధి, దేవుపురం, నందిగామ మండలము, శ్రీకాకులము జిల్లా అను వారిని విశాఖపట్టణము లోని మాధవ ధారా ప్రాంతములో, కుంచుమంభ గుడి వీధిలో గల ఏ4 ముద్దాయి ఇంటి వద్ద అరెస్టు చేసి వారి వద్ద నుండి 70 లక్షల రూపాయల 500 రూపాయల నోట్లను పంచాయతీ దారుల సమక్షములో స్వాధీన పరుచు కొవడమైనది, ఈ కేసులో ఇంకా 06 మంది ముద్దాయిలు అరెస్టు కావాల్సి ఉంది. .
ఈ కేసులో ప్రతిభ కనబరచిన సిఐ లు ఎం. దస్తగిరి బాబు, నంద్యాల తాలూకా సిఐ, రవీంద్ర సి ఐ, నంద్యాల రూరల్ సర్కల్, నంద్యాల తాలూకా పోలీసు స్టేషన్ ఏ స్ ఐ రామ మోహన్ రెడ్డి, నంద్యాల మూడవ పట్టణ ఎస్ఐ బాబు, మరియు సిబ్బంది చంద్ర శేఖర్ %ఎజ-2641, ఖ%. కోటేశ్వర రావు %ఎజ-2544,ూజం వీ.జ%. మద్దిలేటి, మధుసూదన్ రెడ్డి, కృష్ణమ నాయుడులను నంద్యాల ఎస్పీ అభినందించడమైనది.

# బహుజన సమాజ్ పార్టీ లో చేరికలు.

ఆంధ్ర ప్రగతి శ్రీశైలం సెప్టెంబర్ 07:
శ్రీశైలం నియోజకవర్గం లోని ఆత్మకూరు మండలం అంబేద్కర్ భవన్లో జరిగినటువంటి బహుజన సమాజ్ పార్టీ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి నియోజకవర్గం అధ్యక్షులు పల్లె చంద్రశేఖర్ ఆద్వర్యంలో పార్టీలో చేరికలు పాల్గొన్నటువంటి ముఖ్య అతిథిలుగా జిల్లా అధ్యక్షుడు మహేంద్ర నంద్యాల జిల్లా ఇన్చార్జి మౌలాలి మరియు జిల్లా ఇంచార్జ్ లాజర్, నందికొట్కూరు ఇంచార్జి స్వాములు మాట్లాడుతూ బహుజన రాజాధికారం కోసం ప్రతి ఒక్క యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు రాబోయే ఎన్నికల్లో విజయ కేతనం ఎగరవెయ్యలని పిలుపునిచ్చారు. మన మహనీయులు జ్యోతిరావు పూలే, సాహు మహారాజ్, పెరియర్ రామస్వామి, అంబేద్కర్ మహనీయుల స్ఫూర్తిని , అలోచన విధానాన్ని మాన్యవర్ శ్రీ కాన్షీరాం



స్థాపించినటువంటి బహుజన సమాజ్ పార్టీ బెహన్ జి మాయావతి నాయకత్వంలో ప్రతి ఒక్కరు బహుజన రాజ్యాధికారం కోసం మనమందరం కలిసి ఉద్యమించాలని పిలుపునిస్తు మాట్లాడారు. యువకులను భోజన పార్టీలో చేరుస్తూ వారికి భాధ్యతలు ఇస్తూ శ్రీశైలం నియోజకవర్గం ఇన్చార్జిగా కాటేపోగు రామకృష్ణ, ఉపాధ్యక్షుడు పి వినోద్ , నియోజకవర్గం కన్వీనర్ గా పూల శ్యామ్ ట్రెజరర్ ఎస్ కె గౌస్, వీరితో పాటు ఆత్మకూరు మండలం కమిటీ అధ్యక్షుడు ప్రేమ్ రాజ్, మండల ఉపాధ్యక్షులు భాషపోగుల మహేష్, ప్రధాన కార్యదర్శి దర్శనం రమేష్ లను పార్టీలో వారికి జిల్లా నాయకుల సమక్షంలో పార్టీ బాధ్యతలు అప్పగించడం జరిగింది కార్యక్రమంలో బంగ్లా మండలం బీఎస్పీ అధ్యక్షుడు రాజు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీయూడబ్ల్యూజే యూనిట్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఐజేయూ నేత శ్రీనివాసరెడ్డి.

ఆంధ్ర ప్రగతి విజయవాడ సెప్టెంబర్ 07:
ఇటీవల పునర్నిర్మాణం చేసిన ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిట్ కార్యాలయాన్ని ఐజేయూ జాతీయ అధ్యక్షులు కే శ్రీనివాసరెడ్డి గురువారం ఉదయం పారంభించారు. ఈకార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, విజయవాడ యూనిట్ అధ్యక్షులు చావా రవి, కార్యదర్శి కొండా రాజేశ్వరరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మరాజు చలపతిరావు, ఐజేయూ కౌన్సిల్ సభ్యులు ఎస్కే బాబు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దారం వెంకటేశ్వరరావు, దాసరి నాగరాజు, రామారావు, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ రమణారెడ్డి, విజయవాడ అధ్యక్షులు సుబ్బారావు, ఏపీపీజే ఫోటో జర్నలిస్ట్ ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు ఏచూరి శివ, భాస్కరరావు, సాంబశివరావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

దివంగత అంబటి కుటుంబాన్ని పరామర్శించిన ఐజేయూ నేత శ్రీనివాసరెడ్డి

ఇటీవల హృదోగంతో మృతి చెందిన ఐజేయూ స్టీరింగ్ కమిటీ సభ్యులు అంబటి ఆంజనేయులు కుంటుంబాన్ని ఐజేయూ జాతీయ అధ్యక్షులు కే శ్రీనివాసరెడ్డి దంపతులు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత ఆంజనేయులు మృతి చాలా బాధాకరమని ఆయన లేని లోటు ఐజేయూకు తీర్చడం చాలా కష్టమని ఆయన తెలిపారు. ఆయనతోపాటు అంబటి కుటుంబాన్ని ఏపీయూడబ్ల్యూజే నాయకులు అందరూ పాల్గొన్నారు.

ఘనంగా ఐజేయూ నేత శ్రీనివాసరెడ్డి పుట్టిన రోజు వేడుక

ఐజేయూ నేత శ్రీనివాసరెడ్డి పుట్టిన రోజు వేడుకను ఘనంగా విజయవాడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. సతీ సమేతంగా విజయవాడకు వచ్చిన ఆయనకు ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర, విజయవాడ అర్బన్ కార్యవర్గం ఘనంగా పుట్టిన రోజు వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా సతీసమేతంగా వారిని ప్రెస్ క్లబ్లో శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే సభ్యులు అందరూ పాల్గొని శ్రీనివాసరెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలను అందజేశారు.





# మానవత్వం చాటుకున్న మహిళలు.

ఆంధ్రప్రగతి మహానంది సెప్టెంబర్ 07:
మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో సుబ్బలక్ష్మి అనే వృద్ధురాలు దీన స్థితిలో పడిపోయి ఉంది.గురువారం తిమ్మాపురం గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణమ్మ, మునెమ్మ, గంగమ్మ, అనే మహిళలు ఆమెను చూసి చలించిపోయి, వెంటనే ఆమెను స్నానం చేయించి, దుస్తులు మార్చి, గ్రామీణ వైద్యులు రాంప్రసాద్ పిలిపించి వైద్యం అందించి సపర్యలు చేశారు. ఈ సందర్భంగా మానవత దృక్పథంతో స్పందించిన మహిళలను పలువురు అభినందించారు.

# రాజ్ థియేటర్ సర్కిల్ నందు భారీ బహిరంగ సభ.



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 07:
నంద్యాల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ భూమా బ్రహ్మానందరెడ్డి నివాసంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం జరిగింది. "బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నంద్యాలకు విచ్చేస్తున్న నేపథ్యంలో పట్టణంలోని రాజ్ థియేటర్ సర్కిల్ నందు బహిరంగ సభను ఏర్పాటు చేశామని పర్యటన ఇంచార్జ్ ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఎన్.ఎమ్.డి ఫరూక్ మాజీ శాసన సభ సభ్యులు భూమా బ్రహ్మానంద రెడ్డి నంద్యాల నియోజకవర్గం టీడీపీ పరిశీలకులు పోతురాజు రవి కుమార్ నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్.విత్తనాభివృద్ధి శాఖ మాజీ ఛైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి లాయర్ రామచంద్రరావు టిడిపి రాష్ట్ర మైనారిటీ అధ్యక్షులు ముస్తాక్ మౌలానా అహమ్మద్ తో కలిసి బహిరంగ సభ జరిగే స్థలాన్ని పరిశీలించడం జరిగిందని చెప్పారు. 8వ తేదీ సాయంత్రం 5.గంటలకు రాజ్ థియేటర్ సర్కిల్ నందు బాబు ష్యూరిటీ భవిష్యత్తు కు గ్యారెంటీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు.ది

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చిన్న హాస్పిటల్ దగ్గర ఉన్న గ్రంథాలయం కు బుక్స్, రాక్స్ వితరణ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 07:
నంద్యాల పట్టణంలోని చిన్న హాస్పిటల్ దగ్గర ఉన్న గ్రంథాలయం కు పుస్తకాలు, ర్యాక్స్ వితరణ చేయడం జరిగిందని, రొటేరియన్ గొల్ల జయకృష్ణ, ఉపాధ్యాయుడు లక్ష్మీకాంతరెడ్డి పుస్తకాల వితరణకు రాక్స్ వితరణకు ఆర్థిక సహాయ సహకారాలు అందించడం జరిగిందని రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల అధ్యక్షులు దండే దస్తగిరి తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు దండే దస్తగిరి మాట్లాడుతూ గ్రంథాలయము మరుగున పడిపోకుండా ఉండేందుకు ప్రణాళికలు రూపొందించి గ్రంథాలయ అభివృద్ధికి రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల ఆధ్వర్యంలో పూర్వ వైభవం తెస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రటరీ ప్రసాద్ రెడ్డి, కోశాధికారి బాలకృష్ణ, సన్నాళ్ల సాయిరాం రెడ్డి, కోటేశ్వరరావు, గ్రంథాలయ ఇన్చార్జ్ శివ, పుస్తక అభిమానులు పాల్గొనడం జరిగింది.




# మూడవ దశ రీసర్వే ప్రక్రియపై పకడ్బందీ ప్రణాళిక రూపొందించండి.

-జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి



ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 7:
జిల్లాలో చేపట్టిన మూడవ రీ-సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా, వేగవంతంగా పూర్తి చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి సర్వేయర్లను ఆదేశించారు. శుక్రవారం రాత్రి కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ మూడవ విడత రీ సర్వే పక్రియపై మండల, సచివాలయ సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి హరికృష్ణ, డిపిఓ మంజుల భార్గవి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 150 గ్రామాలలో చేపట్టే మూడో విడత రీ సర్వే కార్యక్రమంలో భాగంగా తొలుత 56 గ్రామాలను ఎంపిక చేసుకొని పూర్తి చేసేందుకు పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకోవాలని మండల, సచివాలయ సర్వేయర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే కార్యక్రమంలో ఆలస్యం చేయకుండా నిర్దేశిత గడువులోగా త్వరితగతినగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ లో ఉన్న భూ హక్కు పత్రాల పంపిణీకి సంబంధించి ప్రత్యేక దృష్టి సారించి ఈ నెల 30వ తేదీలోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సర్వే పూర్తయిన గ్రామాలలో పెండింగ్ ఉన్న స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ నిర్దేశించిన గడువు లోపు పూర్తి చేయాలన్నారు.

# వైయస్సార్ ప్రభుత్వంలోనే నంద్యాల అభివృద్ధి.

## - ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 07: గడప గడపకు మన ప్రభుత్వం:పట్టణంలోని 8వ వార్డులో 145 వ రోజు గురువారం "గడపగడపకు మన ప్రభుత్వం "కార్యక్రమం వార్డు ఇంచార్జ్ నిజాంఖాన్ కౌన్సిలర్ తౌహీద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నంద్యాల శాసనసభ్యులు శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి కి ప్రజలు అడుగడుగున బ్రహ్మరథం పట్టారు.మహిళలు హారతులు ఇచ్చి, ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు.. వార్డు ప్రజలు ఎమ్మెల్యే శిల్ప రవి రెడ్డిని ఆప్యాయంగా పలకరిస్తూ , ఆయనకు వెన్ను దన్నుగా నిలబడ్డారు. అయన మళ్లీ2వ సారి ఎమ్మెల్యేగా గెలవాలని, ఆకాంక్షించారు అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ కరపత్రాలను ఎమ్మెల్యేల లబ్ధిదారులకు అందించారు.

ఈ సందర్భంగా నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గంలో వైయస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం అభివృద్ధి ముందుకు సాగుతుందని ముఖ్యంగా నంద్యాల నియోజకవర్గంలో పట్టణంలో తాగునీటి సమస్యతో ప్రజలు ఎంతో ఇబ్బంది పడే వారిని ఇప్పుడు ఆ పరిస్థితిని అధిగమించి అమృత్ స్కీం ద్వారా మంచినీటిని వెలుగోడు నుంచి నంద్యాలకు వచ్చే విధంగా ఏర్పాటు చేశామన్నారు అలాగే విద్యా వైద్యానికి పెద్ద పీట వేస్తూ నూతన మెడికల్ కాలేజీలో విద్యార్థులు విద్యను ప్రారంభించడం నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చి విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించిన ఘనత ఒక జగనన్నకే దక్కుతుందన్నారు గతంలో ఏ నాయకుడు కూడా ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకునే విధంగా ఎవరు చేయలేదని జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రజల కష్టాలు తెలుసుకోవాలని ఉద్దేశంతో ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో పాటు వారి సమస్యలను కూడా తెలుసుకొని వాటిని పరిష్కరించడమే ముఖ్య ఉద్దేశంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు వచ్చే ఎన్నికలలో కూడా ప్రజలందరూ వైయస్ఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ మా బున్నీసా, వార్డు వైసిపి నాయకులు గన్ని బ్యాగ్స్ షేక్ష, ఆమిన్, హుస్సేన్నా, రియాజ్,సలీమ్,రషీద్,దాసరి మహేష్, కాల్వ ఆదినారాయణ ,కాశీం, ఫరూక్, మాలిక్ భాష, ఖాజా ఖాన్ , అన్వర్, ఆర్టీసీ వలి ,రసూల్,షఫీ, వైఎస్ఆర్సిపి కౌన్సిలర్ కోఆప్షన్ సభ్యులు వార్డు ఇన్చార్జులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# బి ఎల్ వో ల తో తాసిల్దార్ కార్యాలయంలో సమావేశం.



ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 07: మహానంది లో మండలం తాసిల్దార్ కార్యాలయంలో బిఎల్వోలతో అధికారులు సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ జనార్ధన్ శెట్టి మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో ఓటర్ల జాబితాకు సంబంధించి మార్పు చేర్పులు మరియు తొలగింపులు ఎన్ని జరిగాయి అనే వాటి కి సంబంధించి గ్రామాల వారిగా వివరాలు పూర్తి చేశారా లేదా అని బి ఎల్ వో లను ప్రశ్నించారు. మండలంలో ఇప్పటికే దాదాపు 1700 ఓట్లు కొన్ని ఇంటి నెంబర్లపై ఉన్నట్లు గుర్తించామని వాటిని విడదీసి కుటుంబాల వారిగా లెక్కలు చేస్తున్నట్లు తెలిపారు. దాదాపు 90 కుటుంబాల లో పదిమంది కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉన్నట్లు నమోదు కావడంతో 1700 ఓట్లు ఉన్నట్లు లెక్కల్లో తేలినట్లు పేర్కొన్నారు. కొన్ని కుటుంబాలు విడిపోయిన ఒకే ఇంటి పేరున నమోదు కావడంతో వాటిపై సాకేతికంగా వివరాలు సేకరించి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి ఎంపిడిఓ శివ నాగజ్యోతి డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు మరియు బిఎల్వోలు పాల్గొన్నారు.

# హిందూ ధర్మం నిత్య సనాతనం చిరపురాతనం.




ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 07: విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా స్థానిక బద్రావతి భావన రుషి కళ్యాణమండపంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

శ్రీకృష్ణ జన్మాష్టమి రోజు 1964వ సంవత్సరంలో స్థాపించబడి హిందూ సమాజ సంఘటనలో అనేక విజయాలను సాధిస్తూ భారతదేశాన్ని ఆధ్యాత్మిక విశ్వ గురువుగా నిలబెట్టడానికి నిత్యం కృషి చేస్తున్న ఏకైక సంస్థ విశ్వహిందూ పరిషత్ మాత్రమేనని ఆర్ఎస్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీ మనోహర్ తెలిపారు.

శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని పట్టణంలోని పది పాఠశాలలలో బృంద నృత్యము, సంగీతము మరియు ఆధ్యాత్మిక ప్రశ్నావళి పై పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ బహుమతులు అందజేయడం జరిగిందని కార్యక్రమ నిర్వాహకులు సత్యనారాయణ తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వైన్ రెడ్డి, బజరంగ్దళ్ రాష్ట్ర కోకన్వీనర్ పాలేపల్లి సందీప్ ,పట్టణ అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, లింగేశ్వర బాబు, జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి శేష సాయి మరియు పట్టణ విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ డైరెక్టర్‌గా నంద్యాల మార్కెట్ అబ్దుల్ కలాం నియామకం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 07: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో. నంద్యాల మాజీ మంత్రివర్యులు శిల్పా మోహన్ రెడ్డి మరియు నంద్యాల ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి సహకారంతో నంద్యాల మార్కెట్ అబుల్ కలాం ఆంధ్ర రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ డైరెక్టర్ నియామకం జరిగింది.ఈ సందర్భంగా అబుల్ కలాం మాట్లాడుతూ మైనారిటీల అభివృద్ధి వైకాపాతోనే సాధ్యమని అన్నారు. తనపై నమ్మకంతో కార్పొరేషన్ డైరెక్టర్గా బాధ్యతలను అప్పగించినందుకు ముఖ్యమంత్రి శ్రీ జగన్మోహన్ రెడ్డికి మాజీ మంత్రివర్యులు శిల్పా మోహన్ రెడ్డి గారికి మరియు నంద్యాల ఎమ్మెల్యే శ్రీ శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డికి మార్కెట్ కలాం కృతజ్ఞతలు తెలిపారు . వైఎస్ఆర్సిపి నాయకులు అలి అబ్బాస్. కౌన్సిలర్ సమద్. మునవర్. హబీబ్. అఫ్రోజ్. ఖాజాపీర్. మరియు ప్రముఖ న్యాయవాది నౌమాన్ భాష. తదితరులు అబుల్ కలాం నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# నంద్యాల జిల్లా శ్రీ గణేష మహోత్సవ కేంద్ర సమితి నూతన కమిటీ ఎన్నిక.




ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 07: గణేష్ ఉత్సవాల నిర్వహణ , మంటప నిర్వాహకుల మరియు అధికార యంత్రాంగం మధ్య సమన్వయ కర్తలుగా వ్యవహరించే ప్రక్రియలో భాగంగా నంద్యాల రెవెన్యూ జిల్లా నూతన కమిటీ ఏర్పాటు చేవడమైనదని కర్నూలు జిల్లా సమన్వయ కార్యదర్శి నాగఫణి శాస్త్రి తెలిపారు.

నూతనంగా ఏర్పాటు చేసిన నంద్యాల జిల్లా శ్రీ గణేశ మహోత్సవ కేంద్ర సమితి కమిటీ లో గౌరవ సలహా సమితి సదస్యులు గా పార్లమెంట్ సభ్యులు శ్రీ పోచా బ్రహ్మానంద రెడ్డి , గౌరవాధ్యక్షులు డా: రామకృష్ణా రెడ్డి , అధ్యక్షులు గా శ్రీ చిలుకూరి శ్రీనివాస్ , కార్యాధ్యక్షులు గా యర్రం విష్ణువర్ధన్ రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి గా మోదాల రామాంజనేయులు ని మరియు అన్ని మండలాల నుండి ప్రాతినిధ్యం ఉండేలా ఉపాధ్యక్ష , కార్యదర్శి మరియు సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని నంద్యాల జిల్లా నూతన గౌరవధ్యక్షులు శ్రీ రామకృష్ణా రెడ్డి తెలుపుతూ నూతన జిల్లా కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# ఏపీలో విద్యా సంస్కరణలు భేష్..

## - నోబెల్ అవార్డు గ్రహీత మైకేల్ క్రేమెర్.

## -సమగ్ర శిక్ష కార్యాలయాన్ని సందర్శించిన చికాగో దిల్ యూనివర్సిటీ బృందం.

ఆంధ్ర ప్రగతి విజయవాడ సెప్టెంబర్ 07: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యా సంస్కరణలు అద్భుతమని నోబెల్ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ మైకేల్ క్రేమెర్ ప్రశంసించారు. సమగ్ర శిక్ష రాష్ట్ర కార్యాలయాన్ని గురువారం నాడు మైకేల్ క్రేమెర్ పాటు చికాగోలోని డి ఐ ఏల్ విశ్వవిద్యాలయానికి చెందిన ఎమిలీ క్యుపిటో బృందం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఎస్.సురేష్ కుమార్, సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు గారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యాభివృద్ధికి చేపడుతున్న పథకాలు, కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం నోబెల్ అవార్డు గ్రహీత మైకేల్ క్రేమెర్, చికాగో యూనివర్శిటీ బృందాన్ని సత్కరించారు. నోబెల్ అవార్డు గ్రహీత మైకేల్ క్రేమెర్ మాట్లాడుతూ సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో (%ూూూ%) ప్రాజెక్టు అమలు చేస్తున్న పాఠశాలలను ఈ బృందం సందర్శించనున్నట్లు పేర్కొన్నారు. 'పాల్' ప్రాజెక్టు అమలులో ఆంధ్రప్రదేశ్ అత్యంత ప్రాముఖ్యతగా నిలిచిందన్నారు. ఈ బృందం మూడు రోజుల పాటు ఏలూరు జిల్లాలో వివిధ పాఠశాలలను సందర్శించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఎస్.సురేష్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థ అమలు తీరు గురించి చికాగో యూనివర్శిటీ బృందం పరిశోధించడం ఆనందకరమన్నారు. ఇలాంటి పరిశోధనలు రాష్ట్రంలో విద్యాభివృద్ధికి మరింత దోహద పడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరచడానికి పి ఏ ఏల్ చొరవ అపారమైనదని సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏఎస్పీడీ డా.కె.వి.శ్రీనివాసులురెడ్డి, శామో జాయింట్ డైరెక్టర్ బి.విజయ్ భాస్కర్ పాల్గొన్నారు.

# అతిసార వ్యాధి బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే ఆర్థర్.

ఆంధ్ర ప్రగతి పగిడాల సెప్టెంబర్ 07: పగిడ్యాల మండలం, బీరవోలు గ్రామంలో అతిసార వ్యాధి లక్షణాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిసి, వెంటనే పగిడ్యాల మండల కేంద్రము లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వైద్యులతో మాట్లాడి,పరిస్థితులకు అనుగుణంగా అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని, ఈ పరిస్థితికి గల కారణాలను తెలుసుకొని పరిష్కార మార్గాలను అన్వేషించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసిన మన నందికొట్కూరు గౌరవ శాసనసభ్యులు శ్రీ తొగురుఆర్థర్.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ శ్రీమతి గంగిరెడ్డి రమాదేవి, ఉండవల్లి ధర్మారెడ్డి, పాలమర్రి జీవన్ సుందర్ రాజు, జి. ఉదయ్ కిరణ్ రెడ్డి, లక్ష్మాపురం భూషి గౌడ్, బీరవోలు తిరుపాలు,మహేష్, మండల అభివృద్ధి అధికారి శ్రీ వెంకట రమణ గారు, డిప్యూటీ తహసిల్దార్, ఏ ఈ ఆర్డబ్ల్యూఎస్ పంచాయతీ సెక్రెటరీ, వైద్య సిబ్బంది, ఇతర వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

